

నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

01 ఆదివారం నవంబర్ 2026 పేజీలు: 3

ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కు పొందాలి

మాజీ రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ



మర్రిగూడ-సత్యనిష్ఠ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ మండల రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ అన్నారు శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఓటు నమోదు చేసుకోవాలని ప్రచారం చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులు అవసరమైన ధృవపత్రాలతో గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, వార్డు సభ్యుడు కొండాపురం నరేష్, పార్టీ సీనియర్ నాయకుడు బూరుగు నాగరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి వట్టికోటి శేఖర్, రామావత్ శ్రీను నాయక్, సిలువేరు చిన్న రాములు తదితరులు ఉన్నారు.

రైతులకు అండగా ప్రజాప్రభుత్వం

- **100 శాతం వేరుశనగ విత్తనాల పంపిణీ**

దేవరకొండ అక్టోబర్ 31 సత్య నిష్ఠ: చందంపేట మండలం పోలేపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం 700 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా



అందిస్తోందని తెలిపారు.ఇతర వ్యవసాయ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, వ్యవసాయ రంగంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా రైతులు, నాయకులు పాల్గొన్నారు.

మునగాల సిఐను మర్యాద పూర్వకంగా కలిసిన పందిరి నాగిరెడ్డి



కోదాడ - అక్టోబర్ 31 (సత్యనిష్ఠ) కోదాడ నియోజకవర్గ పరిధి లోని మునగాల మండల కేంద్రంలో శనివారం నాడు ఇటీవల కాలంలో మునగాల సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కె. ప్రతాప లింగం ను, సిఐ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేసిన కోదాడ యం యస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీ ఈ వో యస్ యస్ రావు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మరియు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ కు కృషి చేయాలని కోరారు. అదే విధంగా 2027 వ సంవత్సరంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ లు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి వైద్యుల సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు సరికొండ నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కుకు కొత్త నిబంధనలు సరికాదు



కోదాడ-అక్టోబర్ 31 (సత్యనిష్ఠ) తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఆన్లైన్ ద్వారా అప్లై చేశాక తిరిగి ఆ అప్లికేషన్ ఫారం తో పాటు ఆధార్, ఓటర్ కార్డ్, డిగ్రీ సర్టిఫికెట్ లు పై గెజిటెడ్ పెట్టించి మండల ఆఫీసులో ఇవ్వాలి అంటున్నారు. ఇది ఎంత వరకు కరెక్ట్, డిగ్రీ సర్టిఫికెట్ లు ఫ్రీ గా ఏమైనా వస్తాయా వాటిని సబ్మిట్ చేసిన తర్వాత గెజిటెడ్ సంతకం ఎందుకు, గ్రాడ్యుయేట్లు ఆ సర్టిఫికెట్లు పట్టుకొని అధికారుల చుట్టూ తిరుగుతూ ఉండాల ఈ తిప్పలు సాధారణ ఓటరుకి లేదు. అటువంటిది గ్రాడ్యుయేట్లకు ఎందుకు అని విద్యావేత్త కాంపాటి ధనంజయ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఓటరుగా ఒకసారి నమోదు చేసిన వారి ఓటును ఎలక్షన్లు వచ్చిన ప్రతిసారి నమోదు చేయాలంటే నిరుద్యోగ యువకులు ఆసక్తి చూపడం లేదని, కాబట్టి మరణించిన ఓట్లు ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శిలు, బిఎల్వోల ద్వారా సమాచారం తీసుకొని మరణించిన వారి ఓట్లను తొలగించి మిగతా ఉన్న ఓటర్లను యధావిధిగా ఉండేలా మండల స్థాయి అధికారులు బాధ్యత వహించాలని కొత్తగా ఓటు హక్కు పొందడానికి ఎలాంటి నిబంధనలు లేకుండా ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నారు. విద్య అభ్యసించిన కళాశాలల సర్టిఫికెట్స్ ఉండగా గెజిటెడ్ అంటూ అవమానించటం బాధా కరమన్నారు ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి నమోదు చేయడం ఎంత వరకు సమంజస మని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఇలాంటి చర్యలు రాజ్యాంగ విరుద్ధమని సామాన్య మధ్య తరగతి యువతను ఓటు హక్కు నుంచి దూరం చేయడమే భావనగా కలుగుతుందన్నారు. సామాన్యుల ఓటు హక్కు ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థలకు లేని ఇబ్బందులు యువకులకు ఎందుకు కల్పిస్తున్నారో అర్థం కావటం లేదని అయోమయంలో విద్యావంతులు ఉన్నారని పలువురు ఆవేదన చెందుతున్నారని, ఆన్లైన్ చేసుకోవాలనే ఆసక్తి లేకుండా చేస్తున్నారని అందుకు నిబంధనలే కారణం అని ధనుంజయ కాంపాటి అన్నారు.

తెలంగాణ-ఏపీలను కలిపే మట్టపల్లి వారధికి 7 ఏళ్లు..

- **ఇంకా బస్సు సౌకర్యం లేదు**
- **రెండు రాష్ట్రాల ఆర్టీసీలు విఫలమయ్యాయి**
- **జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు**





మట్టపల్లి/ దాచేపల్లి -అక్టోబర్ 31-(సత్యనిష్ఠ ప్రతినిధి): తెలంగాణలో సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలం మట్టపల్లి గ్రామానికి, ఆంధ్రప్రదేశ్ లో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి మధ్య నిర్మించిన మట్టపల్లి లక్ష్మీనరసింహ వారధి నిర్మించి ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు బస్సు సౌకర్యం కల్పించకపోవడ ంపై జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు రాష్ట్రాల ఏపీఎస్ ఆర్టీసీ, టీజీఎస్ ఆర్టీసీ నుండి ఎటువంటి బస్సు సౌకర్యం కల్పించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రజలు మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ కి రావాలన్నా, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఏదైనా అవసరాల నిమిత్తం పలనాడు జిల్లాకు వెళ్లాలన్నా ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రాణభయంతో ఆటోలు, మినీ ట్రక్కులు, లారీలు పట్టుకొని గమ్యానికి ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండు రాష్ట్రాల ఆర్టీసీ ఎండీలు ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన, సురక్షిత ప్రయాణం కల్పించాల్సిన బాధ్యత ఇరువురిపై ఉందని అన్నారు. ఈ బస్సు సౌకర్యం కల్పించడానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పల్నాడు జిల్లాకు బస్సు సౌకర్యం కల్పించాలి

పిడుగురాళ్ల డిపో నుండి పెనుగంచిప్రోలు, భద్రాచలం, యాదగిరిగుట్టకు, అలాగే దాచేపల్లి నుండి పిడుగురాళ్ల, మాచర్ల మీదుగా కోదాడ, ఖమ్మం, జగ్గయ్యపేట, హుజూర్ నగర్ లకు బస్సులు నడపాలని,

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగించడం ఖాయం



సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి : నల్గొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పానుగోడు గ్రామములో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగిందన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో వచ్చిన అప్లికేషన్లు ఆన్లైన్ చేయించి గెజిటెడ్ ఆఫీసర్ సంతకం చేయించి (వీ=హా ఎమ్మార్వో) కార్యాలయంలో సంబంధిత అధికారికి అందజేశామనీ బిఆర్ఎస్ మాజీ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులందరూ స్వచ్ఛందగా వచ్చి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టభద్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టభద్రులు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలను నమ్మించి గొంతు కోసిన ఈ దుర్మార్గపు కాంగ్రెస్ పార్టీకి గోరి కట్టే రోజులు దగ్గరా పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బిల్లా వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు అనంతు కరుణాకర్ గౌడ్, రామ్ మధు, నందిపాటి నరహరి, రామ్ సతీష్, పాలంపల్లి మహా ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ హాకీ ప్రాబబుల్స్‌కు నల్గొండ యువకుడు గణేష్ ఎంపికతెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా రికార్డు



గుర్రంపోడు, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ : నల్గొండ పెద్దబండ కాలనీకి చెందిన రావుల గణేష్ జాతీయ హాకీ జట్టు ప్రాబబుల్స్ 45 మంది జాబితాలో చోటు దక్కించుకున్నాడు. కోయంబత్తూర్ లో జరిగిన జాతీయ హాకీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనతో ఈ ఘనత సాధించాడు. తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా రికార్డు సృష్టించాడు.హైదరాబాద్ లో తెలంగాణ హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండ విజయ్ కుమార్ గణేష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు కూతురు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి ఇమాన్ కరీం పాల్గొన్నారు.

మర్రిగూడలో ఘనంగా శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

- **దేశాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం**



మర్రిగూడ–సత్యనిష్ఠ: మాజీ ప్రధానమంత్రి అమరజీవి శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ఐక్యత మరియు పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరీ యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, వెంకటపేట బాలయ్య, ఉపాధ్యక్షుడు జంగిలి రవి, జనరల్ సెక్రటరీ రావుల రాములు, హైతాపాక జంగయ్య, సెక్రటరీ ఈదగోని వెంకటేష్, గ్యారి యాదయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.డి. హష్పక్, పార్టీ సర్పంచులు రేణుక, వెంకన్న, లపంగి నరసింహ, సిరసవాడ బుక్షం, జిల్లా కృష్ణయ్య, గుణిగంటి నరసింహలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేతె శంకర్, భీమ్ నాయక్, బిచ్చు నాయక్, బినగోని ఆదయ్య, ఎలిమినేటి సత్యారెడ్డి, బండి హనుమంతు, ఉపనూతల మల్లయ్య, మదగోని మహేష్ మాల్కోజీ, కాపర్తి రవి, వనపర్తి ఆదయ్య, సిరిపంగి శ్రీను, ఆకారపు శ్రీను, కూరంపల్లి జంగయ్య, సిలివేరి ఆదయ్య, వడ్డె వెంకటేష్, ఎరుపుల శ్రీశైలం మరియు ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మియాపూర్ ప్రభుత్వ భూములు పేద బీసీలకు కేటాయించాలి: సీఎంకు జాజుల లింగం గౌడ్ లేఖ



హైదరాబాద్, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ: మియాపూర్ లోని ప్రభుత్వ భూములను విక్రయించాలనే ఆలోచనను విరమించుకొని, వాటిని నిరుపేద బీసీ కుటుంబాల సంక్షేమానికి వినియోగించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశానని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, విక్రయిస్తే తాత్కాలిక ఆదాయమే తప్ప భవిష్యత్ తరాలకు నష్టమని పేర్కొన్నారు. మియాపూర్ భూముల్లో కొంత భాగాన్ని పేద బీసీలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించడంతో పాటు, బీసీ విద్యార్థులకు హాస్టళ్లు, స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

ఎస్ఆర్ఎం స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే



కోదాడ, అక్టోబర్ 31 – మనం న్యూస్ : కోదాడ బాలాజీనగర్ లోని ఎస్ఆర్ఎం సంకల్ప్ స్కూల్ లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రీ ప్రైమరీ నుంచి 3వ తరగతి విద్యార్థుల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పిల్లలు తాత, అమ్మమ్మలపై ప్రేమను చాటుతూ ఆటలు, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడంతో సందడి నెలకొంది. కుటుంబ విలువలు, పెద్దలను గౌరవించే సంస్కారం నేర్పడమే ఉద్దేశమని చైర్మన్ కేశినేని శ్రీదేవి తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ, అక్టోబర్ 31 – సత్యనిష్ఠ: దేవరకొండ మండలం అమ్మాటివనిగూడెం గ్రామానికి చెందిన శీలం శ్రీనివాస్ కుమారుడు సాయివంశీ–వైష్ణవి వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ హాజరయ్యారు. హైదరాబాద్ లోని కళ్యాం జంగారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించి, దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడారపు హరికృష్ణ, బంధుమిత్రులు, నాయకులు పాల్గొన్నారు.